కాంగ్రెస్‌కు రైతులపై చిత్తశుద్ధిలేదు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి

జన్నారం, డిసెంబర్ 19 : కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపై చిత్తశుద్ధిలేదని, వారి ఉనికిని కాపాడుకునేందుకు తప్పుడు ఆరోపణలు చేయడం మంచిదికాదని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి, ఫజల్‌ఖాన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో గురువారం వారు మాట్లాడారు. యాసంగి సాగుకు రైతులు సిద్ధమయ్యారని, కడెం ప్రాజెక్టులో నీటి నిల్వ ఎంత..?, ఎప్పుడు విడుదల చేస్తారో చెప్పాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ రైతుల పక్షాన ప్రాజెక్టు అధికారులకు వినతి పత్రం అందించారన్నారు. దీనిపై కాంగ్రెస్ నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్, జిల్లా అధికార ప్రతినిధి సిటిమల భరత్‌కుమార్, అల్లం నరేశ్, కేపి నర్సిహులు, జాడి గంగాధర్, జూనుగూరి మల్లయ్య, వోలాల నర్సాగౌడ్, టౌన్ అధ్యక్షుడు బాలసాని శ్రీనివాస్‌గౌడ్, లెక్కల మల్లయ్య, ప్రభుదాస్, సతీశ్ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల విజేత 'శ్రీరాంపూర్'

రెబ్బెన, డిసెంబర్ 19 : వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ 91వ వార్షిక క్రీడల్లో భాగంగా బెల్లంపల్లి ఏరియా గోలేటి భీమన్న క్రీడా మైదానంలో నిర్వహించిన కంపెనీస్థాయి క్రికెట్ పోటీల్లో శ్రీరాంపూర్ జట్టు విజయం సాధించింది. మంగళవారం ప్రారంభమైన పోటీలు గురువారం ముగియగా, హోరాహోరీగా జరిగిన ఫైనల్‌లో ఆర్జీ-1,2 ఏరియా జట్టుపై ఒక్క పరుగు తేడాతో గెలుపొందింది. బహుమతుల ప్రధానోత్సవానికి బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, బెల్లంపల్లి ఏరియా ఎస్‌వోటూ జీఎం రాజమల్లు, ఏరియా ఇంజినీర్ భీంరావ్‌జాడే, పీఈ వీరన్న, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సివిల్(ఎస్ఈ) మదీనా బాషా, సీనియర్ పీవో ప్రశాంత్, స్పోర్ట్స్ సూపర్ వైజర్లు శ్రీనివాస్, అశోక్, ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కిరణ్‌బాబు, జనరల్ కెప్టెన్ చంద్రకుమార్ పాల్గొన్నారు.

సంస్థ అభివృద్ధికి కృషి చేయాలి

శ్రీరాంపూర్, డిసెంబర్ 19 : సింగరేణి ఉద్యోగులు సంస్థపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, అభివృద్ధికి కృషి చేయాలని మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీ కన్వీనర్, ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ఎస్ఆర్పీ-1,3 గనులపై గురువారం మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం నిర్వహించారు. సంస్థ లక్ష్యాల సాధనకు ఉద్యోగులను చైతన్యపర్చడం జరుగుతుందన్నారు. నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తికి కృషి చేయాలని కోరారు. సంస్థ ముందున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు ఉద్యోగులు సమష్టిగా కృషిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్ రాజేందర్, వెంకటేశ్వర్లు, ఏజీఎం మురళీధర్, ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, డీవైజీఎం అరవిందరావు, చిరంజీవులు, మేనేజర్లు ఆమర్‌నాథ్, కట్ట శ్రీధర్, వెంకట్రావ్, విజయ్‌కుమార్, మహేశ్, ఫైనాన్స్ ఆఫీసర్ నరేశ్, డీవైపీఎం రాజేశ్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శులు మురళీచౌదరి, దాడి రాజయ్య, సీనియర్ పీవో గౌస్‌పాషా, సాధన్ పాల్గొన్నారు.

పదోరోజు పాటల రూపంలో నిరసన

నిరసన తెలుపుతున్న ఎస్ఎస్‌ఏ ఉద్యోగులు

ఆసిఫాబాద్ టౌన్, డిసెంబర్ 19 : సమగ్ర శిక్షా ఉద్యోగులు క్రమబద్ధీకరణ కోసం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన దీక్ష పదోరోజుకు చేరింది. ఇందులో భాగంగా గురువారం పాటల రూపంలో తమ నిరసన తెలిపారు. ఎస్ఎస్ఏ దీక్షకు రాష్ట్ర ప్రైవేటు పాఠశాలల కన్వీనర్ యాదగిరి శేఖర్, జిల్లా అధ్యక్షుడు దేవభూషణం, పీఆర్టీయూ అధ్యక్షుడు శ్యాంసుందర్, జైనూర్ ఎంఈవో జాదవ్ మధూకర్, చారిగం ప్రధానోపాధ్యాయుడు, గాయకులు సుందిళ్ల రమేశ్, వాంకిడి ఉపాధ్యాయులు నవీన్, సునిల్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల జిల్లా గౌరవాధ్యక్షుడు మోహన్, ఉపాధ్యక్షురాలు నాగసుధ, ప్రధాన కార్యదర్శి తుకారం, సంఘం జిల్లా కోశాధికారి నగేశ్, మీడియా ప్రతినిధి గేడేకార్ సంతోష్, దుర్గం సందీప్, అన్నపూర్ణ చైతన్య , కేజీబీవీ ప్రత్యేకాధికారులు అరుణ, రమాదేవి, నలంద, ఎంఐఎస్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, రాజేశ్, వెంకటేశ్, పీసీఆర్టీలు అన్నపూర్ణ, స్వప్న, పీటీఐ అధ్యక్షుడు సత్యనారాయణ, రమేశ్, ప్రకాశ్ తిరుపతి, శివరాం, ప్రసన్న, విజయ బాబు, వెంకటేశ్, సుభాష్, సతీశ్, పవన్ పాల్గొన్నారు.

ఎస్టీపీపీ డిస్పెన్సరీలో 'వెల్‌బేబి షో'

జైపూర్, డిసెంబర్ 19 : సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్టీపీపీ డిస్పెన్సరీలో గురువారం 'వెల్‌బేబి షో' నిర్వహించారు. ఈడీ రాజశేఖర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. షోలో పాల్గొన్న పిల్లలకు బేబికింగ్, బేబిక్వీన్, ప్రిన్స్-1, 2, ప్రిన్సెస్-1, 2 కేటగిరీల్లో పోటీలు నిర్వహించారు. పిల్లల ఎత్తు బరువు వ్యాక్సినేషన్ రిపోర్టు, ఐడెంటిఫికేషన్ ఆఫ్ టాయ్స్ లాంటి పరీక్షలు నిర్వహించారు. గెలుపొందిన చిన్నారులకు సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు జైన్‌సింగ్, సముద్రాల శ్రీనివాస్, డాక్టర్ రవీందర్, డాక్టర్ లోకేనాథ్‌రెడ్డి, పర్సనల్ అధికారి ఠాకూర్ మోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

గోలేటిలో 21వ తేదీన..

రెబ్బెన, డిసెంబర్ 19 : గోలేటిలో 21న 'వెల్ బేబీ షో' నిర్వహించనున్నట్లు బెల్లంపల్లి ఏరియా అధికార ప్రతినిధి రెడ్డిమల్ల తిరుపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి ఉద్యోగులు తమ కొడుకులు, బిడ్డలు, మనుమలు, మనుమరాళ్లను తీసుకొని ఉదయం 11 గంటలకు డిస్పెన్సరీలో హాజరుకావాలని సూచించారు. నాలుగేళ్లలోపు వారు అర్హులని, ఉద్యోగి గుర్తింపు కార్డు, ఉద్యోగి దవాఖాన బుక్, పిల్లల డేట్ ఆఫ్ బర్త్, ఇమ్యునైజేషన్ కార్డుతో రావాలని తెలిపారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలి

మంచిర్యాల (ఏసీసీ), డిసెంబర్ 19 : ఆర్థికపరమైన రిజర్వేషన్లు చెల్లవని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పు మేరకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నేతలు డిమాండ్ చేశారు. అందుకు నిరసనగా జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో గురువారం కోటి సంతకాల సేకరణను చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 2019లో 103వ రాజ్యాంగ సవరణ చేసి, అన్యాయంగా ఈ రిజర్వేషన్లను కేంద్రం కల్పించిందని ఆరోపించారు. మరోవైపు దేశంలో 60, రాష్ట్రంలో 56 శాతం బీసీ జనాభా ఉన్నా సంఖ్యకు తగినట్లు రిజర్వేషన్లు కల్పించడం లేదని మండిపడ్డారు. ఈ విషయంలో కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు న్యాయం చేయకపోతే రాబోయే రోజుల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. నాయకులు గుమ్ముల శ్రీనివాస్, అక్కల రమేశ్, కర్రె లచ్చన్న, శాఖపూరి భీంసేన్, రామగిరి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

చెన్నూర్, డిసెంబర్ 19 : ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య విధాన పరిషత్ డీసీహెచ్ఎస్ కోటేశ్వర్ అన్నారు. చెన్నూర్ ప్రభుత్వ దవాఖానను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా దవాఖానలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే దవాఖాన రికార్డులను పరిశీలించి, వైద్యులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ సత్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

డిమాండ్‌కు తగ్గట్టు విద్యుత్ సరఫరా చేయాలి

- ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి
- ఊరు మందమర్రి 220 కేవీ సబ్‌స్టేషన్ పరిశీలన

మందమర్రి, డిసెంబర్ 19 : డిమాండ్‌కు తగ్గట్టు విద్యుత్ సరఫరా చేయాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి అధికారులకు సూచించారు. ఊరు మందమర్రిలోని 220 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాబోయే వేసవిలో విద్యుత్‌కు డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నందున డిమాండ్‌కు తగ్గట్టుగా విద్యుత్ సరఫరా చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. 24 గంటల పాటు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెన్నూర్, మందమర్రి, మంచిర్యాల సబ్‌స్టేషన్లను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ అధికారులు, ట్రాన్స్‌కో ఎస్ఈ వెంకటేశ్వర్లు, డీఈ రాంటెంకి గులాబ్, ఏడీఈ రాజ్‌కుమార్, ఎంఆర్టీ ఏడీఈ రాజేశ్, సబ్‌స్టేషన్ ఏఈ వేముల మౌనిక, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి

మెనూ ప్రకారం భోజనం అందించాలి

- మంచిర్యాల డీఈవో యాదయ్య
- తాండూర్‌లోని ఎంజేపీ గురుకులంలో తనిఖీ
- స్థానికంగా ఉండని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులపై ఆగ్రహం

తాండూర్, డిసెంబర్ 19 : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మంచిర్యాల డీఈవో ఎస్ యాదయ్య పేర్కొన్నారు. మండలంలోని మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారం ఎంఈవో ఎస్ మల్లేశం, సమగ్ర శిక్ష క్వాలిటీ కో ఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తితో కలిసి మౌలిక వసతులను తనిఖీ చేశారు. ఆ సమయంలో ఎంజేపీ ప్రిన్సిపాల్ వినోద్‌కుమార్ అందుబాటులో లేరు. స్థానికంగా ఉండాల్సిన ప్రిన్సిపాల్ నిత్యం వరంగల్ నుంచి రాకపోకలు చేస్తూ విధులు నిర్వహిస్తున్న విషయాన్ని గ్రహించిన డీఈవో ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఈవో సందర్శన విషయాన్ని తెలుసుకున్న ప్రిన్సిపాల్ తను లీవ్‌లో ఉన్నట్లు బోధనా సిబ్బందికి లేక ద్వారా తెలియజేశారు.

తాండూర్ ఎంజేపీ గురుకులంలో తనిఖీ చేస్తున్న డీఈవో యాదయ్య

బోధించే ఉపాధ్యాయులతో పాటు ప్రిన్సిపాల్ ఎళ్లవేళలా స్థానికంగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలలో అందుబాటులో ఉన్న గదుల సంఖ్య, మరుగుదొడ్లు స్నానపుగదులు, కిచెన్ షెడ్ మొదలైనవన్నింటినీ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అద్దె భవనంలో కొనసాగుతున్న గురుకుల పాఠశాలను సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం తాండూర్‌కు తరలించేందుకు గల అవకాశాలను పరిశీలించారు. ఈ అంశాలపై నివేదిక రూపొందించి, కలెక్టర్‌కు అందజేయనున్నట్లు డీఈవో తెలిపారు. ఆయన వెంట ఎంజేపీ గురుకుల పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

రెబ్బెన, డిసెంబర్ 19 : విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ డీఈవో యాదయ్య పేర్కొన్నారు. రెబ్బెన మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజన సమయంలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటలను పరిశీలించారు. అనంతరం వంటగదులు, స్టాక్ రూం, పరిసరాలను చూశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, కూరగాయలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయరాణి, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

రాష్ట్రస్థాయిలో రాణించాలి

నస్పూర్, డిసెంబర్ 19 : సీఎం కప్ పోటీల్లో భాగంగా జిల్లాస్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు అదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో రాణించాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ ఆకాంక్షించారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో కొనసాగుతున్న జిల్లాస్థాయి క్రీడా పోటీలను గురువారం జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్‌వీరు, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈడీ దుర్గా ప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తంనాయక్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరితో కలిసి హాజరయ్యారు. చెస్ పోటీలను ప్రారంభించారు. ప్రతిభ చూపిన వారిని రాష్ట్రస్థాయిలో ఈ నెల 27 నుంచి జనవరి 2 వరకు జరుగనున్న పోటీలకు ఎంపికచేయనున్నట్లు తెలిపారు. క్రీడలతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ టౌన్, డిసెంబర్19 : సీఎం కప్ జిల్లాస్థాయి పోటీలు జిల్లా కేంద్రంలోని గిరిజన క్రీడా పాఠశాల మైదానంలో రెండో రోజూ కొనసాగాయి. పోటీలను జిల్లా యువజన క్రీడల అధికారి రమాదేవి, ఏసీఎంవో ఉద్దవ్, జిల్లా గిరిజన క్రీడల అధికారి మీనారెడ్డితో కలిసి ప్రారంభించారు. రెండో రోజు 15 మండలాలు, రెండు మున్సిపాలిటీల నుంచి సుమారు 700 మంది క్రీడాకారులు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. బాలుర కబడ్డీ, ఖోఖో, బాల బాలికలకు హ్యాండ్ బాల్, అథ్యపత్య, నెట్‌బాల్ క్రీడలు నిర్వహించారు. ఏటీడీవో చిరంజీవి, గిరిజన క్రీడా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగు, పెటా సెక్రటరీ కృష్ణమూర్తి, ఎస్టీఎఫ్ సెక్రటరీ వెంకటేశ్, కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ ధర్మారావు, క్రీడా పాఠశాల శిక్షకులు విద్యాసాగర్, అరవింద్, తిరుమల్, రవి, జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు సాంబశివ రావు, మధుసూదన్, విద్యాసాగర్, రమేశ్, రాజమల్లు, వసీం, జితేందర్, రాకేశ్, కిరణ్, సాయి పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు..

రెబ్బెన, డిసెంబర్ 19 : క్రీడాకారులు క్రీడా నైపుణ్యం పెంచుకొని జాతీయస్థాయి పోటీల్లో రాణించాలని బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ సూచించారు. చెస్ విభాగంలో సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఖైర్‌గూడ ఓసీపీ ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్ హీరాలాల్ కొడుకు అవినాష్, ఈపీ ఆపరేటర్ సత్యనారాయణ కొడకు భువన్‌రుషిని గురువారం జీఎం కార్యాలయంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఖైర్‌గూడ పీవో నరేందర్, పీఈ వీరన్న, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, పీఈటీ భాస్కర్, చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్ సంపత్‌కుమార్, ఉపాధ్యక్షుడు బోగె ఉపేందర్ ఉన్నారు.

బ్యాడ్మింటన్ జట్టు మేనేజర్‌గా సుధాకర్

పుల్లూరి సుధాకర్

నస్పూర్, డిసెంబర్ 19 : బెంగళూరులో 20 నుంచి 24వ తేదీ వరకు జరిగే నేషనల్ సీనియర్ మెన్ అండ్ విమెన్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు మేనేజర్‌గా పుల్లూరి సుధాకర్ నియమితులయ్యారు. రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పుల్లెల గోపిచంద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, సుధాకర్ రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఆయనను అసోసియేషన్ జిల్లా బాధ్యులు గాజుల ముకేశ్‌గౌడ్, భాస్కర్ల వాసు, మీనా రెడ్డి, సత్యపాల్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, కృష్ణ అభినందించారు.

టీఎన్జీవో సభ్యత్వం

హాజీపూర్, డిసెంబర్ 19 : మంచిర్యాల జిల్లాలో టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నదని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీహరి పేర్కొన్నారు. కమర్షియల్ టాక్స్, ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో గురువారం సిబ్బంది స్వచ్ఛందంగా సభ్యత్వం తీసుకున్నట్లు తెలిపారు. సభ్యులు రామ్మోహన్‌రావు, మల్లయ్య, బాపురావు, గోపాల్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

వినియోగించుకోవాలి

జైపూర్, డిసెంబర్ 19 : ఎస్టీపీపీలో పవర్ మేక్ కంపెనీ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించిన క్యాంటీన్ సదుపాయాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని ఈడీ రాజశేఖర్ సూచించారు. అధికారులతో కలిసి గురువారం నూతన క్యాంటీన్‌ను ప్రారంభించి, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జీఎం పీసీఎస్ శ్రీనివాసులు, చీఫ్ ఆఫ్ ఓఅండ్ఎం జైన్‌సింగ్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ సత్యనారాయణ, సీఎంవోఏఐ బ్రాంచ్ అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్, పవర్‌మేక్ కంపెనీ హెడ్ అఖిల్ పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ

కాగజ్‌నగర్, డిసెంబర్ 19 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా టీఎస్ యూటీఎఫ్ జిల్లా నూతన కమిటీని గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా వైద్య శాంతికుమారి, ఉపాధ్యక్షుడిగా ఇందరావు, మహిళ ఉపాధ్యక్షరాలిగా ప్రీతి, కోశాధికారిగా రమేశ్, ప్రధాన కార్యదర్శిగా ఊశన్న ఎన్నికయ్యారు.

సమస్యల పరిష్కారానికి కృషి

రెబ్బెన, డిసెంబర్ 19 : సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కరానికి కృషిచేస్తానని కాంట్రాక్టు కార్మికుల బెల్లంపల్లి ఏరియా ఇన్‌చార్జి సంగెం ప్రకాశ్‌రావు పేర్కొన్నారు. గోలేటి సీహెచ్‌పీలో పర్యటించి, కాంట్రాక్టు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోలెం గట్టయ్య, కొవ్వూరి శ్రీకాంత్, రాజన్న, సాయికుమార్, ముస్క రాయమల్ల తదితరులు పాల్గొన్నారు.

అభ్యాసనా ఫలితాలు పెంపునకు కృషి

రెబ్బెన, డిసెంబర్ 19 : పిల్లలలో అభ్యాసనా ఫలితాల పెంపునకు కృషి చేయాలని జడ్పీఎస్ఎస్ రెబ్బెన కాంప్లెక్స్ హెచ్ఎం విజయరాణి పేర్కొన్నారు. మండలంలోని లక్ష్మీపూర్ ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలను గురువారం సందర్శించి, రూమ్ టూ రీడ్ స్వచ్ఛంద సంస్థ అందించిన ఐఈసీ, లిటరసీ, క్లౌడ్ పోస్టర్, జెండర్ రెస్పాన్సివ్ ఎడ్యుకేషన్ కరదీపికలను అందించారు. హెచ్ఎం లింగయ్య, ఉపాధ్యాయులు కవిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నెట్ బాల్ ఎంపిక పోటీలు

ఆసిఫాబాద్ టౌన్, డిసెంబర్ 19 : జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గురువారం బాలబాలికల నెట్‌బాల్ జిల్లాస్థాయి ఎంపిక పోటీలు నిర్వహించారు. జిల్లా యువజన క్రీడల అధికారి రమాదేవి, నెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అలీబిన్ అహ్మద్, జిల్లా గిరిజన క్రీడల అధికారి మీనారెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ వెంకటేశం, ప్రిన్సిపాల్ మహేశ్వర్ ప్రారంభించారు. కన్వీనర్ తిరుపతి వివరాలు వెల్లడిస్తూ.. జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, కౌటాల, రెబ్బెన మండలాలకు చెందిన 150 మంది క్రీడాకారులు పాల్గొనగా, బాలుర విభాగంలో మొదటి స్థానం ఆసిఫాబాద్, రెండోస్థానం రెబ్బెన, బాలికల విభాగంలో మొదటి స్థానం ఆసిఫాబాద్, రెండోస్థానం కాగజ్‌నగర్ సాధించినట్లు తెలిపారు. పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

సీఎంపీఎఫ్‌పై సమీక్షా సమావేశం

మందమర్రి, డిసెంబర్ 19 : మందమర్రి ఏరియా జీఎం కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో గురువారం ఏరియా ఎస్‌వోటూ జీఎం విజయ్ ప్రసాద్ అధ్యక్షతన సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్-1 హరి పచౌరి యూనియన్ నాయకులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, రామకృష్ణాపూర్ బ్రాంచ్ కార్యదర్శి అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేశ్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, డీజీఎం(ఎఫ్‌అండ్‌ఏ) ఆర్‌వీఎస్‌ఆర్‌కే ప్రసాద్, డీవైపీఎం ఎండీ ఆసీఫ్, నాయకులు, వివిధ గనుల సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

టీపీఏ కార్యవర్గ సమావేశం

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 19 : తెలంగాణ సైకాల జిస్టు (టీపీఏ) మంచిర్యాల జిల్లా నూతన అధ్యక్షుడు రంగు వేణు కుమార్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో మొదటి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాయణ రావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శశికిరణ్, జిల్లా గౌరవ సలహాదారులు కస్తూరి పద్మచరణ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సుమన్, చైతన్య, వైస్ ప్రెసిడెంట్ మొగిలి, రజిత, సమ్మయ్య, సృజన, మోహన్, కవిత, దీప్తి కిరణ్ పాల్గొన్నారు.

'హామీలను నెరవేర్చేదెన్నడు?'

శ్రీరాంపూర్, డిసెంబర్ 19 : సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేదెన్నడో గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు కార్మికవర్గానికి తెలుపాలని సీఐటీయూ అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ ఆర్కే 7గనిపై గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఐటీయూ బ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బాలా జీ, కోశాధికారి కస్తూరి చంద్రశేఖర్, శ్రీనివాసరెడ్డి, పిట్ కార్యదర్శి సమ్మయ్య, భగవాన్‌రెడ్డి, అనిల్, రాకేశ్, రవీందర్, నరేశ్, సత్యనారాయణ, రఫీక్, వేణు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల సందర్శన

దహెగాం, డిసెంబర్ 19 : మండలంలోని దహెగాం, లగ్గాంతోపాటు, పలు గ్రామాల్లోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఏవో రామకృష్ణ సందర్శించారు. ఏఈవోలు, కల్లాల ఇన్‌చార్జీలకు పలు సూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని పలు ఎరువులు, విత్తనాల దుకాణాలను పరిశీలించారు. రైతులకు విక్రయించే విత్తనాలకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో వంశీ, తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల సర్వే పారదర్శకంగా చేపట్టాలి

స్థానికులతో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

జైపూర్, డిసెంబర్ 19 : ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా చేపట్టాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్‌దీపక్ పేర్కొన్నారు. మండలంలోని వెంకట్రావుపల్లె గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను గురువారం ఆయన పరిశీలించారు. సర్వే జరుగుతున్న తీరు, లబ్ధిదారుల వివరాలు నమోదు చేస్తున్న ప్రక్రియ గురించి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని పారిశుధ్య పనులను పరిశీలించారు. నిరంతరం పారిశుధ్య పనులు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో శ్రీపతి బాపురావు, కార్యదర్శి ఉన్నారు.

నాయకుల ముందస్తు అరెస్ట్

లక్షెట్టిపేట, డిసెంబర్ 19 : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న మాల మహానాడు నాయకులను గురువారం లక్షెట్టిపేట పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. వారిలో మాల మహానాడు మండలాధ్యక్షుడు గరిసె రవీందర్, పట్టణాధ్యక్షుడు పెండెం రాజు, యూత్ అధ్యక్